

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 103 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 11, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# వ్యవస్థల నిర్వీర్యంలో.. వ్యక్తుల స్వార్థం !

**ప్రభుత్వ నిర్ణయాలు బేశుగ్గా ఉన్నాయి**
**వ్యక్తుల పైరవీలు బేకారుగా ఉన్నాయి**
**సీఎం కనుసందుల్లోనే అనుచర వర్గాల ఆగడాలు ?**
**అధికారుల బదిలీలలో అడ్డగోలు పైరవీలు**
**ఐదు నెలల వీసీల పాలనలో విద్యార్థులకు చేకూర్చబడిన మేలొక్కటి లేదు**
**తెలియక జరిగిందంటే నమ్మొచ్చు తెలిసి కూడా తప్పులు చేస్తే కాలం వదిలిపెట్టదు**
**వీసీలను నియమించారు మోసగాళ్ల పదవుల కోసం తెగ పైరవీలు చేస్తున్నారు**
**ప్రభుత్వ వ్యవస్థలను అడ్డు పెట్టుకొని రాజకీయలాడుతున్నారు**
**ముఖ్య సలహాదారుల కబంధహస్తాల్లో ప్రభుత్వ వ్యవస్థలు పైరవీలకే ప్రాధాన్యత తప్ప పనితనానికి దిక్కేలేదు**
**మంత్రుల సేవల్లో విశ్వాసం లోపిస్తున్నాయి**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అడ్డగోలు నిర్ణయాలను సీఎంతో సంతకాలు చేయించడాన్ని తీవ్రంగా తప్పుపట్టాల్సిన అవసరం ఉందని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. ఏం చేసినా మమ్మల్ని అడిగే నాధుడే లేడనుకోవడం పొరపాటన్నారు.అధికారం ఉంది కాదని ఇష్ట రాజ్యాంగ పాలిస్తే ప్రజాభంగపాటు తప్పదన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఇటు మంత్రులు,ముఖ్య సలహాదారులు సహచర వర్గం నాయకులు అంతా కలిసి సీఎం కనుసందులోనే నడుస్తున్నారని తెలంగాణ ప్రజలు తిరుగుబాటు గలాన్ని ఎత్తుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం నియమించిన వీసీలు అక్రమార్కుల పదవుల కోసం ఆరాటపడుతూ విశ్వవిద్యాయాల విలువలను దిగజారుస్తున్నారన్నారు. నిజాయితీగా పనిచేయాలనుకునే వీసీలు కూడా అక్రమార్కులను అవినీతిపరులను

- మిగతా 3లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



# ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

## సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష

**నల్గొండ,మార్చి10( జై భీమ్ న్యూస్):**

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి



సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష

- మిగతా 5లో..



# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి

**నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**
**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

వివరాలు 4లో

## రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

**ఆయన వల్లే కోవర్డుల టాపిక్ తెచ్చిన రాహుల్**
**గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దామనుకున్నాం.. బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్**



5

## పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

**కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించించి తానే**
**కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు**
**కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు**
**తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా : చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**



5

జై భీమ్ POWER OF PEOPLE

# సంపాదకీయం

## పాత్రలలో మాధవపెద్ది స్వరం పరకాయ ప్రవేశం

"వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హొహ్హొ నాకే ముందు" అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను వినని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావు ది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవ పెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకే తర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవ పెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు' అని తిను బండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు' అని ధూమ పానం అనర్థాల గురించి హెచ్చరిం చినా, అయయో జేబులో డబ్బులు పోయెనే' అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి' దేవా అంటూ తత్వాన్ని బోధించినా, భలేచాన్సులే' అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవ పెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్' అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకు డు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయా ళం, హిందీ, సింహళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరస య్య, సుందరమ్మ దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకా లలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయ ణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్లి, తను నాగిరెడ్డితో కలిసి అప్పడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఆయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించాడు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టా డు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వర రావు, ఘంటసాల వెంకటేశ్వర రావు తదితరు లందరితో పనిచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయ య్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జొడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నొళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి.75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండ గొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందఱో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది.పద్యం ఆయన గళంలో వయ్యారా లు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడు తున్నది పాత్రలేమో, పాత్రదారు లేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది. ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది. ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలి గింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారా లను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలు లో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన 'వివాహ భోజనంబు' పాట 'సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్'గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించ లేదు. ఆయన సినిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు .ఆయన 78 సంవత్సరాల వయసు లో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించాడు. ఆయన కుమారుడు, కూచిపూడి నృత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ' మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ' నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీనివాస్ లాంటి ప్రముఖులున్నారు.

## మతం కన్న మానవత్వమే మిన్న

మతాలన్నీ మానవత్వాన్ని మాత్రమే బోధిస్తాయి. పరమత సహనం, శాంతియుత పౌర సమాజ జీవనం, వివిధ మతాల పట్ల అవగాహన కలిగి ఉండడం మనందరి కనీస భాద్యత. ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌కు పైగా ప్రజలు పాటించే ఇస్లామ్ పౌర సమాజంలో నిగూఢంగా దాగి ఉన్న సంస్కృతి, వారసత్వం, విశ్వ శాంతియుత సహజీవనం లాంటివి ఇతర మతస్తులతో పాటు వివిధ ప్రాంతాల ఇస్లామ్ మతస్థులు కూడా ఒకరినొకరు అర్థం చేసుకోవాలని లక్ష్యంతో అమెరికన్ రచయిత, సినీ నిర్మాత జావేద్? మహమ్మద్? చొరవతో ప్రతి ఏట 11 మార్చి రోజున "వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్" పాటించడం 2010 నుంచి జరుగుతున్నది. కళలతో విషయ అవగాహన జరుగుతుందని, మత ప్రచారాలకు సినిమాలు కూడా ఉపయోగపడతాయని, పలు వేదికల్లో చర్చల ద్వారా మత సారాలను తెలుసుకోవచ్చనే భావనలకు రూపంగా ఈ వేదికలు పని చేస్తున్నాయి. కాలీగ్రఫీ లేదా చేతి వ్రాత ఆధారంగా కూడా ఖురాన్ బోధనలను, అరాబిక్ సామెతలు ప్రచారం చేయడం జరుగుతున్నది. ఇస్లామ్‌లోని మత వైవిధ్యాలు, విలక్షణతలు తెరపై చూపడంలో సఫలీకృతం అయిన ఆస్కార్ అవార్డు విజేత అస్గర్ ఫరాదీ లాంటి సినీ నిర్మాతల కృషి కూడా మరువలేనిది. వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్–2025 వేదికగా వివిధ మతాలు/నమ్మకాల మధ్య అవగాహన వారధి కట్టం నిరంతరం జరగాలి. ప్రాంతాలను బట్టి ఇస్లామ్ పాటించే వారి సంస్కృతి, ఆచార వ్యవహారాల్లో ఉన్న సారూప్యతలు, తేడాలను కూడా అర్థం చేసుకోవడానికి ఈ వేదికలు ఉపకరిస్తున్నాయి. ప్రపంచ ముస్లిమ్‌ల మధ్య నెలకొన్న వ్యత్యాసాలను చెరిపివేస్తూ చర్చలతో సమైక్య భావనలకు పట్టం కట్టడానికి సినిమాలు, కళలను మాధ్యమంగా తీసుకోవాలి. ముస్లిమ్‌ల వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు, వివాహ వేడుకలు, ఇతర ఆచార వ్యవహారాల్లో ఉన్న తేడాలను ఆకళింపు చేసుకొని ఏకం కావడానికి ఈ దినోత్సవం వినియోగపడాలి. 'ముస్లిమ్' అంటే "దేవుడికి సమర్పణ" అని, 'ఇస్లామ్' అంటే "(దేవుడికి) లొంగిపోవడం" అని తెలుసుకోవాలి. ప్రవక్త, దేవుడి మధ్య జరిగిన సంభాషణగా "ఖురాన్"ను గుర్తిస్తారు. నేడు ముస్లిమ్‌ల్లో షియా, సున్నీలుగా విడిపోయి ఉన్నారు. వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్ వేదికగా విద్యాలయాలు, ప్రార్థనామందిరాలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమాల్లో పౌర సమాజ అవగాహనలు నిర్వహించడం జరుగుతున్నది. డిజిటల్ యుగంలో భూమి కుగ్రామం అయిన వేళ మతం కన్న మానవత్వం మిన్నయని, సుఖజీవనానికి శాంతి మంత్రం జరిపించాలని తెలుసుకొని మసులుకుందాం, మానవత్వానికి పట్టం కడదాం.

# తీరని దాహార్తిలో దేశ జనాభా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి.

కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది. దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళు తున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలు ఆపేస్తే..

### కీవ్ సేనలు కుప్పకూలుతాయి: ఎలాన్ మస్క్

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ రష్యాతో యుద్ధాన్ని నిరంతం కొనసాగేలా చేస్తున్నారని అమెరికా బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆదివారం మండిపడ్డారు. ఒకవేళ తాను 'స్టార్ లింక్' ఇంటర్నెట్ సేవలను నిలిపేస్తే, యుద్ధరంగంలో కీవ్ సేనలు ఓడిపోతాయని హెచ్చరించారు. 'ఎక్స్' వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు మస్క్ స్పందించారు. 'శ్వేతసౌధం సమీపంలో భారీ ఉక్రెయిన్ జెండా ఆవిష్కరణకు నిధులు ఎవరు కేటాయించారు?' అంటూ ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు జవాబుగా,'మొనాకోలో విలాస భవనాలు కలిగిన వారిపై, టాప్ 10 మంది ఉక్రెయిన్ సంపన్నులపై ఆంక్షలు విధించాలి. తద్వారా ఇలాంటి కార్యకలాపాలకు కట్టడి ఏర్పడుతుంది' అన్నారు. 'ఉక్రెయిన్‌నే ఎందుకు లక్షం చేసుకుంటున్నారు?' అనే ట్వీట్‌కు మస్క్ స్పందిస్తూ 'ఉక్రెయిన్ విషయంలో చర్చలకు రావాలంటూ నేను ఇదివరకే పుతిన్‌కు సవాలు విసిరాను. కాగా కీవ్ సైన్యానికి మా స్టార్‌లింక్ వ్యవస్థ దన్నుగా నిలుస్తోంది. ఒకవేళ దాని ఇంటర్నెట్ సేవలను వారికి నిలిపేస్తే ఉక్రెయిన్ ఓటమి ఖాయం. ఏళ్ల తరబడి సాగుతున్న ఊచకోత విసుగు పుట్టిస్తోంది. వాస్తవికతతో ఆలోచించేవారు, పరిస్థితిని అర్థం చేసుకునేవారు ఎవరైనా ఈ



యుద్ధాన్ని ఆపాలని కోరుకుంటారు' అని మస్క్ పేర్కొన్నారు.

# ఉక్రెయిన్ సైనికులపై దాడికి గ్యాస్ పైప్‌లైన్‌ను ఉపయోగిస్తున్న రష్యా

కురుస్క్ ప్రాంతంలో వెనుక నుంచి ఉక్రెయిన్ దళాలపై దాడికి రష్యన్ ప్రత్యేక దళాలు ఒక గ్యాస్ పైప్‌లైన్ లోపల కిలోమీటర్లు నడిచారని ఉక్రెయిన్ మిలిటరీ, రష్యన్ వార్ బ్లాగర్లు వెల్లడించారు. ఒక అనూహ్య దాడిలో కీవ్ స్వాధీనం చేసుకున్న తన సరిహద్దు ప్రావిన్స్ భాగాలను తిరిగి తన అధీనంలోకి తెచ్చుకునేందుకు మాస్కో యత్నిస్తోంది. ఉక్రెయన్ ఆగస్టులో కురుస్క్ లోపలికి చొచ్చుకుపోయేందుకు సాహసోపేతంగా సీమాంతర దాడి ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం దరిమిలా రష్యన్ భూభాగంపైకి అది అతిపెద్ద దాడిగా భావిస్తున్నారు. కొన్ని రోజుల్లోనే ఉక్రెయిన్ దళాలు వ్యూహాత్మక సరిహద్దు పట్టణం సుద్జాతో సహా వెయ్యి చదరపు కిమీ భూభాగాన్ని కైవసం చేసుకుని, వందలాది మందిని రష్యన్ యుద్ధ ఖైదీలుగా తీసుకున్నాయి. భవిష్యత్తులో శాంతి చర్చల్లో బేరసారాల్లో లబ్ధి పొందడం, తూర్పు ఉక్రెయిన్‌లో దాడుల నుంచి రష్యన్ సైనికులను మళ్లించేలా ఒత్తిడి చేయడం లక్షంగా ఆ దాడి నిర్వహించినట్లు కీవ్ వెల్లడించింది. అయితే, ఉక్రెయిన్ అకస్మాత్ దాడి జరిగిన కొన్ని నెలల తరువాత కురుస్క్‌లో ఆ దేశం జవాన్లు 50 వేల మందికి పైగా సైనికుల అవిశ్రాంత దాడులతో భయవిహ్వాలురై ఉన్నారు, ఆ 50 వేల మందిలో రష్యా మిత్ర దేశం ఉత్తర కొరియా సైనికులు కొందరు కూడా ఉన్నారు. వేలాది మంది ఉక్రెయన్ జవాన్లను ప్రత్యర్థి దళాలు చుట్టుముట్టే ప్రమాదంలో ఉన్నట్లు



యుద్ధ రంగం ఓపెన్ సోర్స్ చిత్రపటాలు సూచిస్తున్నాయి. ఉక్రెయిన్‌లో జన్మించిన, క్రెమ్లిన్ అనుకూల బ్లాగర్ ఒకరు 'టెలిగ్రామ్'లో చేసిన పోస్టల ప్రకారం, యూరప్‌నకు గ్యాస్ సరఫరా కోసం మాస్కో ఇటీవలి వరకు ఉపయోగించిన పైప్‌లైన్‌లో దాదాపు15 కిమీ మేర రష్యన్ సైనికులు నడిచారు.

వెల్లడించింది. వారిలో ఎక్కువ మంది కాల్పుల్లో మరణించినట్లు సంస్థ తెలియజేసింది.

## సిరియాలో అల్లర్లు, ప్రతీకార హత్యలు

డమాస్కస్ : సిరియా భద్రత దళాలు, పదవీచ్యుత అధ్యక్షుడు బషర్ అసద్ మద్దతుదారులకు మధ్య రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణలు తార స్థాయికి చేరుకున్నాయి. ప్రతీకార హత్యల్లో వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 14 సంవత్సరాల క్రితం మొదలైన సిరియా ఘర్షణల్లో ఇంత భారీ స్థాయిలో హింస చెలరేగడం ఇదే ప్రథమం. ఈ ఘర్షణల్లో 745 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు బ్రిటన్‌కు చెందిన 'సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్' వెల్లడించింది. వారిలో ఎక్కువ మంది కాల్పుల్లో మరణించినట్లు సంస్థ తెలియజేసింది. 125 మంది ప్రభుత్వ భద్రత బలగాల సభ్యులు, అసద్ అనుబంధ సాయుధ గ్రూపులకు చెందిన 148 మంది ఉగ్రవాదులు మరణించినట్లు సంస్థ తెలిపింది. లటాకియా నగరం చుట్టూ ఉన్న పెద్ద ప్రాంతాల్లో విద్యుత్తు, తాగునీరు నిలచిపోయినట్లు సంస్థ తెలియజేసింది. అసద్‌ను అధికారం నుంచి తొలగించిన మూడు మాసాల తరువాత గురువారం ఈ ఘర్షణలు మొదలయ్యాయి. కొత్త ప్రభుత్వానికి ఇది సవాల్‌గా మారింది. అసద్ దళాలను తిప్పికొడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ దారుణ హింసకు 'వ్యక్తిగత చర్యలే' కారణమని ప్రభుత్వం ఆరోపించింది.

# వ్యవస్థల నిర్వీర్యంలో వ్యక్తుల స్వార్థం

మొదటి పేజీ తరువాయి

వెనుకేసుకొస్తుంటే విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏంటి అని తీవ్రంగా హెచ్చరించారు. విద్యావ్యవస్థలో జరిగే రాజకీయాలు "గుడాల" గంపకాడ"బేరాలాడినట్లు సాగుతుందన్నారు.ఆస్తుల సంపాదనే ముఖ్యమని భావిస్తే పేద బిడ్డల గోడు పట్టించుకునేదేవరంటూ ప్రశ్నించారు.విద్యార్థులకు మేలు జరిగే కాడ అక్రమార్కులందరూ ఏకమై విద్యార్థుల జీవితాలకు వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు.ప్రభుత్వ నిర్ణయాలకు నామరూపం లేదు, చట్టబద్ధతకు రక్షణ లేని విధంగా ప్రభుత్వ వ్యవస్థలో కొనసాగుతున్న అధికార దాహార్తి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారుల కబంధహస్తాల్లో ప్రభుత్వ వ్యవస్థలు కొనసాగించబడుతూ అడ్డగోలు నిర్ణయాలకు కేరఫ్ అడ్రసులుగా తయారయ్యాయన్నారు. వ్యాపారాలలో,క్లాస్ వన్ కాంట్రాక్టులలో ప్రధాన రాజకీయ పైరవీలు కొనసాగిస్తూ అధికార యంత్రాంగంపై అధిపత్యపు పలుకుబడిని ఉపయోగిస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయాల్లో దొడ్డి దారిన అనర్హులైన పాలకమండలి సభ్యులను, అన్ని విశ్వవిద్యాలయాలలో పాలకమండలి కమిటీలను నియమించడంలో ముఖ్య సలహాదారుల ముఖ్యపాత్ర ఉందని దానివల్ల విశ్వవిద్యాలయ ఉనికి పూర్తిగా దెబ్బతిన్నదన్నారు.టీజీపీఎస్సీ చైర్మన్ పదవిని చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రభుత్వ శాఖలోనైనా పనిచేయడానికి వీలులేని నియమాలు కచ్చితంగా కనిపిస్తున్నప్పటికిని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీకి విశ్రాంత ఆచార్యుడు గంటా చక్రపాణి నియమించి అత్యంత పొరపాటు చేశారన్నారు. టీజీపీఎస్సీ శాఖలో చైర్మన్గా సీనియర్ ఆచార్యుని నియమించాలని చట్టంలో స్పష్టంగా కనిపిస్తున్నప్పటికి ఐఏఎస్ అధికారుడు బుర్ర వెంకటేశంను నియమించి మరో పొరపాటు చేశారన్నారు.ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వ కార్యాలయాల్లో అర్హత కలిగిన అధికారులను సామాన్య శాఖలకు కేటాయిస్తూ అనుభవం లేని అధికారులను పలుకుబడి పేరుతో ఉన్నతమైన శాఖలలో నియమించి రాజకీయ పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. అధికారుల పైరవీలలో పూర్తిగా రాజకీయ జోక్యం ఒరవడి వ్యవస్థలు నిర్వీర్యమైపోతున్నాయన్నారు. ఒకవైపు ప్రభుత్వం చిక్కుముడు లాంటి పురాతన సమస్యలను ఒక్కొక్కటిగా తీసుకొని పరిష్కారం చేస్తుంటే సొంత నాయకులే ప్రభుత్వానికి కుంపటిలా తయారై రహస్య వ్యతిరేక రాజకీయాలకు పాల్పడుతూ సీఎంను మెప్పించే క్రమంలో తెగ నటిస్తున్నారన్నారు. తెలంగాణ సెక్రటేరియట్లో ఎక్కడ చూసినా ఆ సార్ల పేరే మారుమోగుతుండడం మరో విశేషమన్నారు. ఆ సార్లు ఎవరు అంటూ తెలంగాణ సమాజం సూటిగా ప్రశ్నిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం కావడానికి కృషి చేయాల్సిన నాయకులు వ్యవస్థల వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ ఉంటే వ్యక్తిగత స్వార్థంతో వ్యవస్థలను ఆగం చేయాలని కుట్రలు పన్నినట్లుగా ఉందన్నారు.అన్ని తెలిసిన నాయకులు కావాలని రాజకీయాలు ఆడుతున్నారని ప్రజలు తిరుగుబాటు చేయడంలో ఒకరిద్దరు రాజకీయ నాయకుల స్వభావమే ప్రధాన లోపంగా కనిపిస్తుందన్నారు.

**విద్యా రాజకీయాలు మారేదెన్నడు..**

గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థలలో, విశ్వవిద్యాలయాలలో అక్రమార్కులకు పెద్దపీట వేసిన పాలనధికారులని నేటి వీసీలు అటు.... ఇటు... మారుస్తూ అలాంటి పేరు మోసిన అక్రమార్కుల కనసందల్లోనే పాలన కొనసాగిస్తున్నారన్నది వాస్తవం కాదా అంటూ సూటిగా అడిగారు. విద్యావ్యవస్థల అధికార పదవులు రాజకీయానికి దాసోహం అయినట్లుగా కనిపిస్తున్నాయన్నారు. గత వీసీల కాలంలో అక్రమాలు అత్యధికంగా జరిగినాయని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏరి కోరి కొత్త వీసీలను నియమిస్తే గత ప్రభుత్వపు ఆనవాలనే కొనసాగిస్తూ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే పనిలో ప్రస్తుత వీసీలు కాలయాపన చేస్తున్నారే తప్ప ఏ ఒక్క సమస్యకు పరిష్కారం మార్గం చూపు లేకపోతున్నారన్నారు. పైగా గతంలో కొనసాగిన అక్రమార్కులను దగ్గర పెట్టుకొని ఏరి కోరి సమస్యలు సృష్టిస్తూ విద్యావ్యవస్థలను పతనం చేయడంలో కీలకపాత్రలు పోషిస్తున్నారన్నారు. అన్ని విశ్వవిద్యాలయాలలో అక్రమార్కులకు వీసీల చాంబర్లలో గంటల తరబడి పని ఏంటంటూ సూటిగా ప్రశ్నించారు. అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంటే ముఖ్య సలహాదారుల పైరవీలతో అన్ని విశ్వవిద్యాలయాల్లో అక్రమార్కులు అవినీతిపరులను గమనిస్తుంటే ప్రస్తుత వీసీలపై పెత్తనం చెలాయిస్తూ చెలరేగిపోతున్నారన్నారు. వరంగల్ మహిళ సాధికారత శక్తి బహిరంగ సభలో విద్యావ్యవస్థలకు పూర్వవైభవం తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు నిరుద్యోగులకు విద్యావ్యవస్థ అధికారులకు బహిరంగ హామీ ఇచ్చినప్పటికిని ప్రస్తుతం జరుగుతున్న విద్యావ్యవస్థలలో, విశ్వవిద్యాలయాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ ఒత్తిళ్లను, అధికార పదవులను పసిగడుతుంటే అంతా సీఎం కనుసందుల్లోనే సలహాదారుల పేత్తనాలు కొనసాగుతున్నాయని తెలంగాణ ప్రజలు, తెలంగాణ నిరుద్యోగులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు తిరుగుబాటుదారిని ఎంచుకునే మార్గాలకు సిద్ధపడుతున్నారన్నారు. అక్రమార్కులు అవినీతిపరులకు పూర్తి సహకారంగా నిలబడుతున్న రాజకీయ నాయకులు ఉన్నతాధికారులు విద్యార్థుల పట్ల నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ వ్యవస్థల పట్ల కనీసం కనికరం లేని స్వభావాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు, ప్రభుత్వ సూచనలు మేరకే పరిపాలన కొనసాగిస్తున్నామని ప్రతి సమస్యను ప్రభుత్వంపై నెట్టేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను పటిష్టం చేయాల్సిన ప్రభుత్వ ముఖ్య నాయకులు అంతా ప్రభుత్వ వ్యవస్థల వ్యతిరేక శక్తులకు సహకరించడాన్ని ముఖ్యమంత్రితో సహా ఏ ఒక్కరూ పసిగట్టలేకపోతున్నారన్నారు. అంతా కలిసికట్టుగా కావాలని ఉన్నత విద్యను గత పాలకుల అడుగుజాడల్లో కొనసాగిస్తున్నారని తప్ప కొత్తదనం ఏం లేదని తీవ్రంగా విమర్శించారు.

**వీసీల పాలనతో విద్యార్థుల విరక్తి నేటి ప్రత్యేక కథనంలో..**

# గ్రామాల అభివృద్ధి కోసం యువత స్థానిక ఎన్నికల్లో బరిలోకి దిగాలి

**వరిపల్లి అనిల్ కుమార్ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

గ్రామాభివృద్ధికి కోసం యువత ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం అత్యంత కీలకమైనది. నేటి సమాజంలో అనేక గ్రామాలు ప్రాథమిక సదుపాయాల్లేక కొట్టుమిట్టాడుతున్నాయి. అయితే, యువతలో ఉన్న శక్తి, ఉత్సాహం, ఆలోచనా విధానం ఈ పరిస్థితిని మార్చగలదు. కానీ, యువత రాజకీయాల్లోకి రావడానికి ముందుకు రావడం చాలా తక్కువగా కనిపిస్తుంది. ఇది మారాల్సిన సమయం ఆసన్నమైంది. గ్రామాల్లో అభివృద్ధి కేవలం ఓటమి – గెలుపు అనే రాజకీయ ప్రయోజనాలకే పరిమితమవ్వడం వల్లనే అనేక గ్రామాలు ఇప్పటికీ వెనుకబాటులో ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో గ్రామాభివృద్ధికి యువత రాజకీయాల్లోకి రావడం తప్పనిసరి. యువతలో ఉన్న ఆలోచనా శక్తి, కొత్త అభిప్రాయాలు గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయి. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్యం వంటి ప్రాథమిక సదుపాయాలు మెరుగుపడాలంటే యువతే నాయకత్వ బాధ్యతలు చేపట్టాలి. కొత్త ఆలోచనలతో, ప్రగతిశీల ఆలోచనా ధోరణితో పనిచేసే యువ నాయకుల ద్వారా గ్రామానికి అవసరమైన మార్పులు త్వరితగతిన సాధ్యమవుతాయి. కొన్ని గ్రామాల్లో అక్రమాలు, అవినీతి, ప్రభుత్వ పథకాల దుర్వినియోగం జరుగుతుండటం చూస్తున్నాం. కానీ, యువత రాజకీయాల్లోకి వచ్చి నాయకత్వం చేపడితే ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. యువతలో ఉండే నిబద్ధత, నిజాయితీ వల్ల ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా చేస్తారు. గ్రామాల్లో పేదలు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు యువత నాయకత్వంలోనే పరిష్కారమవుతాయి. గ్రామాభివృద్ధికి కృషి చేసే యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా సమాజంలో నిజమైన మార్పు తీసుకురాగలరు. యువత రాజకీయాల్లోకి రావాలంటే ముందుగా గ్రామ స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్ వంటి స్థానిక సంస్థల్లో పోటీ చేయాలి. రాజకీయాల్లోకి అడుగుపెట్టే ముందు గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకోవాలి. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఎలాంటి లంచాలు, మద్యం పంపిణీ లాంటి అసహజ పద్ధతులకు దూరంగా ఉండాలి. నిజాయితీతో, గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు రావాలి. పాత రాజకీయ నాయకులు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయకపోతే గ్రామ ప్రజలు యువతనే నాయకులుగా ప్రోత్సహించాలి. యువత రాజకీయం




అంటే డబ్బు, మద్యం పంచడం అనే అభిప్రాయాన్ని మారుస్తూ ం గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన యువతను ప్రోత్సహించాలి. ప్రతి ఓటు ఎంతో విలువైనది. మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలి. నిజాయితీ, సమర్పణతో పనిచేసే యువతే గ్రామాభివృద్ధికి మూలస్తంభంగా నిలబడగలరు. మనం వేసే ప్రతి ఓటు గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలి అని వరిపల్లి అనిల్ కుమార్ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# 24/7ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24 %ఇ% 7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు తిరుమల్, నందిరాం నాయక్, దేవేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు.




# ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు) భద్రపరచగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే త్రైమాసిక సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన భద్రత, సీసీ కెమెరాలు, రికార్డుల నిర్వహణ, తదితర రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవి శ్రీనివాస్ రావు, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

**చౌటుప్పల్: (జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వారు చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు ఈ శిబిరంలో దృష్టిలోపం ఉన్న వాళ్లను గుర్తించి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతున్న తెలియజేశారు. నిరుపేదలైనటువంటి వాళ్లకు ఉచిత కండ్ల ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ యొక్క సదా అవకాశాన్ని దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆసుపత్రి వారు కోరారు ఈ యొక్క శిబిరము దేవలమ్మ నాగవరం గ్రామం గ్రామపంచాయతీ వద్ద నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క శిబిరము బుధవారం రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి వారు తెలియజేశారు ఈ యొక్క సదవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

# ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు యువత కృషి చేయాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే**


**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి – తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన యువజన సంఘాల సభ్యులకు గణిత విభాగంలోని సెమినార్ హాల్లో లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ వెంకటరెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ ఏ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. మ్యాథమెటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, యూనివర్సిటీ డెవలప్మెంట్ ఆఫీసర్ వాసుదేవ రెడ్డిలు యువత నిర్దేశించి ప్రసంగించారు. ముగింపు సమావేశానికి హనుమకొండ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ క్షమా దేశ్పాండే హాజరై మాట్లాడుతూ 15 నుండి 20 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న యువత ఎక్కువగా ఈ వ్యాధి గురవుతున్నారని, శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం వివిధ యువజన సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి స్టేట్ రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ ప్రొఫెసర్ పింగళి నరసింహారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఐసిటి సి సూపర్వైజర్ ఆడెపు రామకృష్ణ, మ్యాథమెటిక్స్ విభాగాధిపతి డాక్టర్ భారవిశ్వర్మ, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ఎల్పి రాజ్ కుమార్ వివిధ యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ డీసీపీ రాజ మహేం ద్ర నాయక్ ఘన్ పూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి పాలకుర్తి రోడ్డులోని శివుని పల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్ పార్కింగ్ స్థలాలు, హెలిప్యాడ్, పరిశీలించడంతో పాటు ముఖ్యమంత్రికి కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్ పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో సమీక్షా జరిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అన్ని దానాలకేల్లా రక్తదానం గొప్పది

**కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అన్ని దానాల కెల్లా రక్తదానం గొప్పది అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ (కో ఎడ్యుకేషన్) కళాశాల మార్చి 10వ తేది ఉదయం కళాశాల జాతీయ సేవా పథకం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యంలో కళాశల సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్న రక్తదాన శిభిరాన్ని ప్రారంభిస్తూ మాట్లాడారు, రక్త దాన ప్రాముఖ్యత గొప్పది అని, ప్రాణాలని నిలబెడుతుంది అని, రోడ్డు ప్రమాదాలు, తలసేమియా వారికీ రక్త అవసరాలు చాలా ఉంటాయి అన్నారు, కొన్ని గ్రూప్ ల రక్తం ప్రత్యేకంగా ఉంటుంది అన్నారు, విద్యార్థులు నుంచి 180 కి పైగా యూనిట్ల బ్లడ్ ను సేకరించారు, ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, పాలక మండలి సభ్యులు అనితా రెడ్డు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ చైర్మన్ డాక్టర్ పి. విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్. రాధిక, డాక్టర్ సుమలత, డాక్టర్ వి. మహేందర్, డాక్టర్ అసిం ఇక్బాల్, ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ డి. శైలజ, ఎం. సౌజన్య, సహాయ రిజిస్ట్రార్ బి. నేతాజీ, బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి

**నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని, సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, అదనపు కలెక్టర్లు వెంకటరెడ్డి, డీసీపీ సలీమా, ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కీయులో రెండు రోజుల జాతీయ సదస్సు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్, వరంగల్ చాప్టర్ అద్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు మార్చి 12 %-% 13 తెదిలల్లో న్యూ హారిజాన్స్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ దురింగ్ 21స్ట్ సెంచరీ %-% ఛాలెంజ్ అండ్ ఆపర్చునిటీస్ అనే అంశం పై కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహిస్తునట్టు సెమినార్ డైరెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి ఒక ప్రకటనలో తెలిపారు, ప్రారంభ సమావేశానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా విచేస్తారని, గౌరవ అతిథులుగా వరంగల్ స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఘన్ శ్యాం సోలంకి, ప్రధాన వక్త గా గుంటూరు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కామర్స్ విభాగ డీన్ ఆచార్య ఆర్. శివ రామ్ ప్రసాద్ విచేస్తారని, ఈ సెమినార్ కన్వీనర్ గా డాక్టర్ కే. ఫణింద్ర కుమార్, కో కన్వీనర్ గా డాక్టర్ బి. ప్రగతి వ్యవహరిస్తారని, విద్యార్థులు, పరిశోధకులు హాజరుకావాలి అని ఆచార్య పి. అమరావేణి తెలిపారు.

# ఈ రోజు పొలం బాట కార్యక్రమం రైతులందరూ సహకరించాలి

**విద్యుత్ శాఖ ఏఈ హసన్ పర్తి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈ రోజు హసన్ పర్తి విద్యుత్ సిబ్బందితో పాటు ఇతర విద్యుత్ సిబ్బంది పొలం బాట కార్యక్రమంలో భాగంగా పోల్ టు పోల్ రోజు లైన్లో స్తంభముల వంగిన మద్య స్తంభములు అవసరమున్నచో గుర్తించగలరువైర్లను సక్రమంగా ఉండేటట్లు చూస్తారు కావున అసంపర్తి రైతులు విద్యుత్ సిబ్బంది మీ వ్యవసాయ బావి వద్దకు వస్తారు వచ్చేవరకు మీ బావి దగ్గర వేచి ఉండి సమస్యలు ఏమన్నా విద్యుత్ సమస్యలుఉంటే తెలుపగలరు సిబ్బంది పైన తెలిపిన విషయాలను పరిష్కరిస్తారనీ కావున రైతులందరూ మీ వ్యవసాయ బావి దగ్గర ఉండి సహకరించగలరని కోరుతున్నామని అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ హసన్ పర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ కమీషనరేట్ సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్ పట్టణం లోని కాకతీయ పారామెడికల్ కాలేజీ లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన, షీ టీమ్స్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్ గారు మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువతలోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వార్డులు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు కాకతియ పారామెడికల్ కళాశాల సిబ్బంది, షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ ఉపాధ్యాయునిలు, 300 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీతో గడువు**

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో ఇరు జిల్లాల కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించుకొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేట్ ఫీజుతో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్ఆర్ఎస్ తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్ఆర్ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్ఆర్ఎస్ ఉన్న ప్లాటుకు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు స్థల పరిశీలన



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న వరంగల్ కేంద్రంగా సభ నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం మాజీమంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, గండ్ర వెంకట రమణారెడ్డి, తాటికొండ రాజయ్య ముఖ్య నేతలు. కాజీపేట మండలం భట్టుపల్లి, ధర్మసాగర్ మండలం ఉనికిచర్లలో రెండు స్థలాలను పరిశీలించారు. 5లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు హరీష్‌రావు తెలిపారు. సభ ఏర్పాట్లపై పార్టీ నేతలతో చర్చించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు, పార్టీ శ్రేణులకు సూచించారు. అంతకు ముందు బహిరంగ సభకు స్థల పరిశీలనకు హనుమకొండకు విచ్చేసిన హరీష్ రావుకు జిల్లా బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు.

## వెంకట్రావుపేటలో కళంలో మిర్చిని తగులబెట్టిన దండగులు

**కొత్తగూడెం,మార్చి10( జై భీమ్ న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో కళ్లంలో ఆరబెట్టిన మిర్చిని తగలబెట్టారు గుర్తుతెలియని దుండగులు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం చెప్తున్నారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు పురుషోత్తం కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం.. సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి..ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 114 వినతులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లకు అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతులు అందజేసిన ప్రజలు జిల్లా కలెక్టర్, అధికారులను కోరారు. వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు జికె ఒలంపియాడ్లో అత్యుత్తమ ఫలితాలు

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని, దానిద్వారా సమాజం గురించి అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు పోటీ పరీక్షలలో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని మరియు వాటిలో విజయాలు సాధించడానికై ఎంతగానో ఉపకరిస్తుందని వారు అభిప్రాయ పడ్డారు. ప్రతి విద్యార్థి సమాజంలోని విషయాలను సమగ్రంగా సముచితంగా తెలుసుకోవాలని వారు చెప్పారు. ఇందులోని విషయాలు కేవలం ఇప్పటికే కాకుండా రాబోయే రోజులకు కూడా చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు జి.కె.లోని విషయాలను క్రమం తప్పకుండా పుస్తకపఠనం, వార్తా పత్రికలను చదవడం ద్వారా పెంపొందించుకోవాలని, వివిధ సంస్థల వారు నిర్వహించేటు వంటి పలుప్రతిభా పరీక్షలలో ఘన విజయాలు సాధించి ఇతరులకు దీటుగా నిలవాలని తెలియజేశారు. ఈ క్రమంలో గత నెలలో న్యూఢిల్లీ కి చెందిన పోటీ పరీక్షల సంస్థ అయిన గ్లోబల్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి పాఠశాల స్థాయి జి.కె ఒలంపియాడ్లో పాఠశాలకు



చెందినటువంటి 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు ఎ. మయాంక్ రెడ్డి, 4వ తరగతి, ఎ. మాన్యశ్రీ పటేల్, 5వ తరగతి, ఎ. అక్షిత నాయక్, 6వ తరగతి, కె. భువనశ్రీ, 6వ తరగతి, యం. శివెన్ రెడ్డి, 7వ తరగతి, కె. సాయి వర్షిత్, 7వ తరగతి, యన్. కృష్ణప్రతీక్, 9వ తరగతి, జి. హేమంత్ జాదవ్, 9వ తరగతి, కె. విశ్వక్సేన్, 9వ తరగతి, కాంస్య పతకాలు మరియు ప్రశంసాపత్రాలు సాధించారని, యస్.పి. కృష్ణచైతన్య, 7వ తరగతి, రజత పతకం మరియు ప్రశంసాపత్రాలు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ చాటినందుకు మరియు పతకాలను కైవసం చేసుకునందకు పుష్పగుచ్ఛాలతో పాటు జ్ఞాపికలను అందేసి భవిష్యత్తులో నిర్వహించబోయే వివిధ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి

విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

# నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

**రాజకీయంగా ఫైట్ చేస్తా**

**త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి**

**హైదరాబాద్,మార్చి10( జై భీమ్ న్యూస్):**

తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని.. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. 'ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని.. వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే 'జగ్గారెడ్డి...వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖారారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుమ అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని.. దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు. కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎ భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్,మార్చి10( జై భీమ్ న్యూస్):**

మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

**కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించించి తానే**

**కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు**

**కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు**

**తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా : చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,మార్చి10( జై భీమ్ న్యూస్):**

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో తీర్పు వాయిదా

**హైదరాబాద్,మార్చి10( జై భీమ్ న్యూస్) :**

ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది. గతంలో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్టలో నమోదైన రెండో ఎఫ్‌ఐఆర్‌పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్‌పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు సహా పలువురిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాధాకిషన్ రావు తన వాదనలు వినిపించారు. కానీ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో విచారణ జరపాలని, చాలా ఆధారాలను సేకరించాల్సి ఉంటుందని, కీలక అంశాలు వెలుగులోకి రావాలని ఈ క్రమంలో రాధాకిషన్‌కు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు మొదటి ఎఫ్‌ఐఆర్‌లో జ్యుడిషియల్ రిమాండ్ నుంచి కొద్దిరోజుల క్రితమే రాధాకిషన్ బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో రెండో కేసుకు సంబంధించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పూర్తి కాగా.. న్యాయస్థానం తీర్పు ఎలా ఉండబోతంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

**ఆయన వల్లే కోవర్డుల టాపిక్ తెచ్చిన రాహుల్**

**గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దాంమనుకున్నాం.. బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్**

**హైదరాబాద్,మార్చి10( జై భీమ్ న్యూస్) :**

రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్‌ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# మార్కెట్‌లో ఈవీ స్కూటర్ల జోరు..

భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో ప్రస్తుతం ఈవీ వాహనాల జోరు పెరిగింది. ముఖ్యంగా ఈవీ స్కూటర్ల అమ్మకాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు ఈవీ స్కూటర్ల వెర్షన్లు రిలీజ్ చేస్తున్నాయి. అయితే విరివిగా దొరికే ఈ స్కూటర్స్‌లో ఏ స్కూటర్ ఎంచుకోవాలనే అనుమానం అందరికీ ఉంటుంది. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 /వీఎ2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ ఢ కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 /వీ ఎ2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ ఢ కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి. ఓలా ఎస్1 ఎయిర్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.07 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 151 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్ 5.5 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 90 కి.మీ.ల వేగంతో దూసుకుపోతుంది. ఫీచర్ల పరంగా ఈ స్కూటర్ ఏడు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ స్క్రీన్, మూవ్ ఓఎస్ 4.0, డిజిటల్ స్పీడోమీటర్‌తో పాటు నావిగేషన్, బ్లూటూత్, వైఫైలతో వస్తుంది. హీరో ఎలక్ట్రిక్ ఆప్టిమా సీఎక్స్ ఈవీ స్కూటర్ ధర రూ.1.06 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ స్కూటర్ 550 వాట్స్ బీఎల్‌డీసీ మోటారుతో శక్తిని పొందుతుంది. అలాగే ఈ స్కూటర్ 1.2 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది. 52.2వీ, 30 ఏహెచ్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4-5 గంటలు పడుతుంది. ఈ స్కూటర్ సింగిల్, డబుల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తుంది. డబుల్ బ్యాటరీ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ.లు ప్రయాణించగలదు, గంటకు 45 కి.మీ.ల గరిష్ట వేగాన్ని అందుకోగలదు.





# పన్ను చెల్లింపు ఇక మరింత సులభం..




భారతదేశంలో నిర్ణీత ఆదాయం దాటాక పౌరులు ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్నుదారులకు పెరిగిన టెక్నాలజీ ద్వారా సౌలభ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకుంటుంది. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపు విధానాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఈ నేపథ్యం ఈ-పే ద్వారా పన్ను చెల్లించే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతదేశంలోని ఆదాయపు పన్ను రిటర్న్ ఫైల్ చేసే వారి కోసం ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఈ-పే పన్ను సేవలకు అందుబాటులో ఉన్న 30 బ్యాంకుల జాబితాను ఆదాయపు పన్ను శాఖ విడుదల చేసింది. ఈ సారి ఈ-పే పన్ను సేవల కోసం రెండు కొత్త బ్యాంకులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌తో పాటు తమిళనాడు మర్చంటైల్ బ్యాంక్ ద్వారా కూడా ఈ-పే పన్ను సేవలను పొందవచ్చు. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ పోర్టల్‌లో వివరాలను అప్‌గ్రేడ్ చేశారు. తాజా చర్యలతో మొత్తం 30 బ్యాంకులు ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ పన్ను చెల్లింపులకు అందుబాటులో ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డీసీబీ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, జమ్ము %ఢ% కాశ్మీర్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, పంజాబ్ ఢ సింధ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, ఆర్‌బీఎల్ బ్యాంక్, యుకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, సిటీ యూనియన్ బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, తమిళనాడు మర్చంటైల్ బ్యాంక్ ద్వారా ఈ-పే పన్ను సేవలను పొందవచ్చు.


# సామ్‌సంగ్ ఎస్23 ఫోన్‌పై బంపర్ ఆఫర్..

భారతదేశంలో ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్స్ వినియోగం బాగా పెరిగింది. ఇటీవల మంచి ఫీచర్స్‌తో వచ్చే ప్రీమియం స్మార్ట్ ఫోన్స్ అమ్మకాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో సామ్‌సంగ్‌కు సంబంధించిన ప్రీమియం స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఎస్-23పై ఫ్లిప్‌కార్ట్‌లో బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేసే వారిని వారి బడ్జెట్ కొంత ఆలోచనల్లో పడేస్తుంది. ఇలాంటి వారు సామ్‌సంగ్ సూపర్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్‌పై ఫ్లిప్‌కార్ట్ భారీ తగ్గింపును ప్రకటించింది. ఏకంగా ఈ ఫోన్‌పై రూ. 50,000 వరకు తగ్గింపు ఆఫర్ చేస్తున్నారు. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్ అసలు ధర రూ.95,999గా ఉంది. ఈ ఫోన్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో 56 శాతం భారీ తగ్గింపు తర్వాత కేవలం రూ.41,999కే లభిస్తుంది. అంటే దాదాపు సగం ధరకే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు. అలాగే సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్‌ను ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేస్తే 5 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నారు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్ కార్డులపై రూ. 750 వరకు అదనపు తగ్గింపు అందుబాటులో ఉంటుంది. అలాగే మీరు మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను మార్చుకున్నప్పుడు దాదాపు రూ.39,150 వరకు తగ్గింపు వస్తుంది. మీ పాత ఫోన్‌పై ఎక్స్ఛేంజ్ ఆఫర్ రూ.15,000 ఎక్స్ఛేంజ్ వాల్యూ కడితే ఈ ఫోన్‌ను కేవలం రూ.26,999కే పొందవచ్చు.



# దేశీయ మార్కెట్లు లాభాలతో ప్రారంభం

నష్టాలకు బ్రేకిచ్చి దేశీయ మార్కెట్లు ఈ వారంలో లాభాలతో మొదలయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు సూచీలకు మద్దతుగా నిలుస్తుండటంతో సోమవారం ట్రేడింగ్‌లో మార్కెట్లు లాభాలను సూచించాయి. సెన్సెక్స్ 200 పాయింట్లకు పైగా లాభపడగా, నిఫ్టీ 22,600 మార్క్‌ను దాటింది. ఈరోజు ఉదయం 9 గంటల 30 నిముషాల సమయంలో సెన్సెక్స్ 227 పాయింట్లు పెరిగి 74,560 వద్ద, నిఫ్టీ 72 పాయింట్ల లాభంతో 22,625 వద్ద ట్రేడవుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 34 పైసలు క్షీణించి 87.29గా కొనసాగుతోంది. నిఫ్టీలో సన్‌ఫార్మా, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు రాణిస్తుండగా, ఇండస్ ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, బజాజ్ ఆటో, ఐటీసీ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లు సోమవారం మిశ్రమంగా కనబడుతున్నాయి. జపాన్ నిక్కీ 0.57 శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.47 శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.2 శాతం మేర లాభాల్లో ఉండగా, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 1.69 శాతం నష్టాల్లో ట్రేడవుతోంది. చైనా మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. మరోవైపు, అమెరికా మార్కెట్లు గత శుక్రవారం లాభాలతో ముగిశాయి. ఎస్అండ్‌పీ 500 0.55శాతం, నాస్‌డాక్ 0.7శాతం, డోజోన్స్ 0.52శాతం మేర పెరిగాయి.



# పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం,



పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.. ముఖ్యంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతుంటాయి. పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.. ముఖ్యంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతుంటాయి.. అందుకే.. ఎప్పటికప్పుడు బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. తాజాగా గోల్డ్, సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. సోమవారం (10 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.80,390, 24 క్యారెట్ల పదిగ్రాముల గోల్డ్ ధర రూ.87,700 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,000 గా ఉంది. కాగా.. బంగారం 10 గ్రాములపై రూ.10, వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడండి.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,390, 24 క్యారెట్ల ధర రూ.87,700 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,390, 24 క్యారెట్ల ధర రూ.87,700 గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.80,540, 24 క్యారెట్ల ధర రూ.87,850 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.80,390, 24 క్యారెట్ల ధర రూ.87,700 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.80,390, 24 క్యారెట్ల రేటు రూ.87,700 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.80,390, 24 క్యారెట్ల ధర రూ.87,700 గా ఉంది.

# స్టార్టప్స్‌లో వేగుచుక్క 'స్విగ్గీ'

ఆలోచనను వ్యాపారంగా మార్చిన శ్రీహర్ష మాజేటి.. రూ.1,400 కోట్ల ఆస్తులు ఒక ఆలోచన జీవితాలనే మార్చివేస్తుంది. ఇంకా ఎందరికో దిక్సూచిలా పని చేస్తుంది. ఫుడ్ డెలివరీ యాప్ 'స్విగ్గీ' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మాజేటి శ్రీహర్ష ప్రయాణమే. ఆలోచనను వ్యాపారంగా మార్చిన శ్రీహర్ష మాజేటి.. రూ.1,400 కోట్ల ఆస్తులు ఒక ఆలోచన జీవితాలనే మార్చివేస్తుంది. ఇంకా ఎందరికో దిక్సూచిలా పని చేస్తుంది. ఫుడ్ డెలివరీ యాప్ 'స్విగ్గీ' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మాజేటి శ్రీహర్ష ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. 'స్విగ్గీ'తో దేశ ఫుడ్ డెలివరీ బిజినెస్ స్వరూపాన్నే మార్చివేసి రూ.1,400 కోట్ల అధిపతిగా ఎదిగిన తెలుగు బిడ్డ మాజేటి శ్రీహర్ష విశేషాలు. మాజేటి శ్రీహర్ష, భారత ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ 'స్విగ్గీ' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ. మన దేశ అంకుర సంస్థ(స్టార్టప)ల్లో స్విగ్గీలా సూపర్ డూపర్ హిట్టయిన స్టార్టప్ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ఈ యాప్ మన దేశ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఫుడ్ బిజినెస్ స్వరూప, స్వభావాల్నే మార్చివేసింది. చేతిలో మొబైల్. అందులో స్విగ్గీ యాప్ ఉంటే చాలు. మనకు ఇష్టమైన ఏ రెస్టారెంట్ నుంచైనా పసందైన ఆహారాన్ని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి నిమిషాల్లో ఆస్వాదించవచ్చు. మన దేశ ఫుడ్ బిజినెస్ స్వరూపాన్ని ఇంతగా మార్చివేసిన మాజేటి శ్రీహర్ష జీవితం ఎందరో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చక్కటి ప్రేరణ. విజయవాడలో పుట్టి పెరిగిన శ్రీహర్ష ఉన్నత మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు. తల్లి డాక్టర్. తండ్రికి విజయవాడలో చిన్న రెస్టారెంట్ ఉండేది. శ్రీహర్ష ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీకి అదే ప్రేరణ అనుకోవచ్చు. తండ్రి వ్యాపార మెళకువలు, తల్లి క్రమ శిక్షణ శ్రీహర్ష ఉన్నతికి పునాదుల్లా పని చేశాయి. ఎంతో మంది ప్రముఖులను తీర్చిదిద్దిన రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న బిట్స్‌లో ఆయన తన ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఇంజనీరింగ్‌తోనే ఆగక ఫిజిక్స్‌లోనూ పీజీ పూర్తి చేశారు. అంతటితోనూ ఆగకుండా చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్ కోర్సు లెవల్ 2 కూడా పూర్తి చేశారు. తర్వాత కోల్‌కతా ఐఐఎం నుంచి పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. ఈ కోర్సులన్నీ శ్రీహర్షలో దాగి ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తకు సానపట్టాయి.



# పంత్‌ను ఓ ఆటాడుకున్న కోహ్లీ!

2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి భారత్ వరుసగా రెండో ×జజ టైటిల్‌ను సొంతం చేసుకుంది. మ్యాచ్ అనంతరం కోహ్లీ తన సరదా చేష్టలతో ట్రోఫీ వేడుకలో ప్రధాన ఆకర్షణగా మారాడు. భారత జట్టు రోహిత్ శర్మ సారథ్యంలో 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో భారత క్రికెట్ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి, భారత క్రికెట్ జట్టు వరుసగా రెండో ×జజ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం రాత్రి దుబాయ్‌లో జరిగిన ఈ ఘన విజయం భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది. ఫైనల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ పెద్దగా రాణించకపోయినప్పటికీ, మ్యాచ్ అనంతరం జరిగిన ట్రోఫీ వేడుకల్లో మాత్రం ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. ట్రోఫీ ప్రదానోత్సవం సందర్భంగా జట్టు సభ్యులంతా సంబరాల్లో మునిగితేలిన వేళ, కోహ్లీ షాంపైన్ బాటిల్ తీసుకుని యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్‌పై స్ప్రే చేశాడు. అనుకోకుండా దొరికిపోయిన పంత్ ఆశ్చర్యానికి గురవుతుండగా, కోహ్లీ అతన్ని సరదాగా ఎగతాళి చేయడం స్టేడియంలో ఉన్నవారిని నవ్వులు పూయించింది. హర్షిత్ రాణా కూడా ఈ సరదా సమయంలో కోహ్లీకి తోడు వచ్చి మరింత మజాను తెచ్చాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్‌లో భారత జట్టు రోహిత్ శర్మ సారథ్యంలో న్యూజిలాండ్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో రోహిత్ శర్మ (76), శ్రేయస్ అయ్యర్ (48), కెఎల్ రాహుల్ (34 నాటౌట్) ముఖ్యపాత్ర పోషించారు. అక్షర్ పటేల్ (29) మరియు హార్దిక్ పాండ్యా (18) కూడా విలువైన పరుగులు చేశారు. ఈ విజయంతో భారత జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక టైటిళ్లను గెలిచిన జట్టుగా నిలిచింది. 2025 కిరీటంతో పాటు, 2013, 2002 ఎడిషన్లలో కూడా భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. గతంలో



ఆస్ట్రేలియా 2006, 2009 సంవత్సరాల్లో రెండు సార్లు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఇక న్యూజిలాండ్ (2000), దక్షిణాఫ్రికా (1998), వెస్టిండీస్ (2004), పాకిస్తాన్ (2017) ఒక్కోసారి మాత్రమే ఈ ట్రోఫీని గెలుచుకున్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలవడం ద్వారా భారత్ తన ఛాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత, చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను కూడా మట్టికరిపించింది. టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తికరమైన పోరుగా భావించబడిన మ్యాచ్‌లో, భారత్ బ్లాక్ క్యాప్స్‌పై 44 పరుగుల తేడాతో గెలిచింది. సెమీ–ఫైనల్‌లో, ఆసీస్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది.

# కావ్య పాప మాజీ ప్లేయర్‌ను రీప్లేస్ చేసేది ఈ ముగ్గురే..

హ్యారీ బ్రూక్ 2025 నుంచి తప్పుకున్న తరువాత, ఢిల్లీ క్యాపిటల్స్ అతనికి ప్రత్యామ్నాయాన్ని వెతుకుతోంది. మైఖేల్ బ్రేస్‌వెల్, గుల్బాదిన్ నాయిబ్, డెవాల్డ్ బ్రెవిస్ లాంటి మూడు ప్రత్యామ్నాయాల కోసం ప్రయత్నించవచ్చు. వీరిలో ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాలతో ఢిల్లీ క్యాపిటల్స్‌కు బలం చేకూర్చుతారు. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. అన్ని జట్లు సన్నాహాల్లో బిజీగా ఉన్నాయి. నిన్న, భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ గెలిచిన సమయంలో ఇంగ్లాండ్ యువ బ్యాట్స్‌మన్ హ్యారీ బ్రూక్ ఐపీఎల్ 18వ సీజన్ నుంచి తన పేరును ఉపసంహరించుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇంగ్లాండ్ క్రికెట్ ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని ఐపీఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నానని బ్రూక్ ప్రకటించాడు. బ్రూక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకోవడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు, అతను గత సీజన్‌లో కూడా ఇదే పని చేశాడు. అయితే, ఆ సమయంలో అతని అమ్మమ్మ మరణించింది. దీని కారణంగా అతను భారత పర్యటన నుంచి ఐపీఎల్ నుంచి తన పేరును ఉపసంహరించుకున్నాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో చాలా బాగా రాణించాడు. బ్రేస్‌వెల్ బ్యాటింగ్‌లో కొన్ని మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. బౌలింగ్‌లో కూడా తన ప్రతిభను చూపించాడు. ఈ ఆటగాడికి తన ఆల్ రౌండ్ సామర్థ్యాలతో మ్యాచ్‌ను మలుపు తిప్పగల సామర్థ్యం ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో బ్యాటింగ్ దిగి, బంతితో కూడా రాణించగల సామర్థ్యం ఉన్న విదేశీ ఆటగాళ్ళు ఎవరూ లేరు. ఇటువంటి పరిస్థితిలో, బ్రేస్‌వెల్‌ను హ్యారీ బ్రూక్‌కు ప్రత్యామ్నాయంగా పరిగణించవచ్చు. . గుల్బాదిన్ నాయిబ్: ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ లేకపోవడం స్పష్టంగా తెలుస్తోంది. ఆ స్థానాన్ని ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన గుల్బాదిన్ నయబ్ భర్తీ చేయగలడు. మెగా వేలంలో నబీని ఎవరూ కొనుగోలు చేయలేదు. కానీ, ఇప్పుడు హ్యారీ బ్రూక్ నిష్క్రమణ కారణంగా అతనికి మార్గం సుగుమం అయింది.



# ఫ్యాన్స్‌కి గుడ్‌న్యూస్.. తదుపరి ఛాంపియన్స్ ట్రోఫీ ఎప్పుడు?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌లో భారత్ విజయం సాధించిన తర్వాత, తదుపరి ఎడిషన్ 2029లో భారతదేశంలో జరుగుతుందని ఐసీసీ ప్రకటించింది. ఇది భారత అభిమానులకు ఎంతో సంతోషానిచ్చే వార్త. 2029 టోర్నమెంట్‌లో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా పాల్గొంటుంది. పాకిస్తాన్ పాల్గొనడం, మ్యాచ్‌ల నిర్వహణ విధానంపై మాత్రం సందిగ్ధం నెలకొంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ ఆదివారం భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగింది. దుబాయ్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించగలిగింది. ఈ విధంగా, 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. అదే సమయంలో, రోహిత్ శర్మ కెప్టెన్సీలో, టీం ఇండియా రెండోసారి ఐసీసీ ట్రోఫీని గెలుచుకుంది. ఫైనల్లో, న్యూజిలాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. డారిల్ మిచెల్ (64) ఇన్నింగ్స్ సహాయంతో కివీస్ జట్టు 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. అనంతరం ఛేజింగ్‌లో భారత జట్టు 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఈ లక్ష్యాన్ని చేరుకుంది. భారత విజయానికి హీరో రోహిత్ శర్మ, అతను 74 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ విధంగా తొమ్మిదవ ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ ఘనంగా ముగిసింది. ఇప్పుడు చాలా మంది అభిమానుల మదిలో ఛాంపియన్స్ ట్రోఫీ తదుపరి ఎడిషన్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది? ఛాంపియన్స్ ట్రోఫీని తదుపరిసారి 2029 లో నిర్వహిస్తారు. అప్పటికి భారత జట్టు చాలా భిన్నంగా కనిపిస్తుంది. అయితే, కొంతమంది ఆటగాళ్ళు తొమ్మిదవ ఎడిషన్‌లో భారత జట్టు విజేత జట్టులో భాగమైన వారే ఉంటారు. అదే సమయంలో, భారతదేశం 2029 ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వబోతోంది. దీంతో ఫ్యాన్స్‌కు ఇది ఎంతో గుడ్‌న్యూస్‌లా మారింది. 2029 ఛాంపియన్స్ ట్రోఫీని భారత గడ్డపై నిర్వహిస్తామని 2021 నవంబర్‌లోనే ఐసీసీ ప్రకటించింది. అయితే, ఇది ఏ నెలలో నిర్వహించబడుతుందో సమయం వచ్చినప్పుడు మాత్రమే తెలుస్తుంది. తదుపరిసారి, టీం ఇండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఛాంపియన్స్ ట్రోఫీలోకి ప్రవేశించనుంది. ఆతిథ్య దేశంగా ఉండటం వల్ల, టీమ్ ఇండియా ఖచ్చితంగా దీని నుంచి ప్రయోజనం పొందుతుంది.




# టాస్‌పై గందరగోళం.. అశ్విన్ క్లారిటీ



ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ దుబారు వేదికగా భారత్ – న్యూజిలాండ్ మధ్య ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు నెట్టింట టాస్‌పై గందరగోళం నెలకొంది. దీనిపై టీమిండియా మాజీ ఆటగాడు రవీచంద్ర అశ్విన్ క్లారిటీ ఇచ్చాడు. భారత్ మాత్రం ఫైనల్‌లో టాస్ గెలవాల్సిన అవసరం లేదన్నాడు. 'నా అభిప్రాయం ప్రకారం భారత్ ఈసారి కూడా టాస్ గెలవకుండా ఉంటేనే బాగుంటది.. కివీస్‌కే ఏది ఎంచుకోవాలో వాళ్ల ఇష్టం.. అప్పుడు భారత్‌ను క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టేసే ఛాన్స్ లేకపోలేదు.. కానీ, భారత్ ఇప్పటి వరకు ఈ ట్రోఫీలో టాస్ ఓడిపోయినప్పుడు లక్ష్య ఛేదనకు దిగినా.. తొలుత బ్యాటింగ్ చేసినా గెలిచింది.. ఈసారి కూడా టీమిండియా విజయం సాధిస్తుంది..” అని పేర్కొన్నాడు. కాగా ఇప్పటి వరకు వరుసగా 14 వన్డేల్లో భారత్ టాస్ కోల్పోగా.. అందులో రోహిత్ శర్మ 11 సార్లు టాస్ ఓడిపోయిన విషయం తెలిసిందే.

# విరాట్ కోహ్లీ ఇకపై వన్డేలు ఆడడా?

టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న తర్వాత, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ గురించి వార్తలు వచ్చాయి. కోహ్లీ తన రిటైర్మెంట్ గురించి స్పందిస్తూ, తాను తన అనుభవాన్ని తరువాతి తరం ఆటగాళ్ళతో పంచుకుంటానని, జట్టును మెరుగైన స్థితిలో ఉంచడానికి ప్రయత్నిస్తానని తెలిపాడు. రోహిత్ శర్మ కూడా వన్డేల నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను గెలుచుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ న్యూజిలాండ్‌ను ఓడించి, మూడోసారి విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల రిటైర్మెంట్ గురించి చాలా చర్చ జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా ఇప్పటికే టీ20ల నుంచి రిటైర్ అయ్యారు. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచిన తర్వాత, ఈ ముగ్గురు ఆటగాళ్ళు వన్డేల నుంచి కూడా రిటైర్ కావొచ్చు అనే ఊహాగానాలు చెలరేగాయి. ఎందుకంటే, తదుపరి ప్రపంచ కప్ 2027 లో ఉంది. అప్పటికి వీరి ఏజ్ ఇంకా పెరుగుతుంది. అయితే, ఈ ముగ్గురు ఆటగాళ్లు రిటైర్ కాలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచిన తర్వాత, విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆయన మాట్లాడుతూ.. నేను వీలైనంత తరచుగా ఈ ఆటగాళ్లతో సంభాషించడానికి ప్రయత్నిస్తాను. నా అనుభవాలను పంచుకుంటాను. నేను ఇన్ని సంవత్సరాలు ఎలా ఆడగలిగాను. జట్టును విడిచిపెట్టినప్పుడు, మెరుగైన స్థితిలో ఉంచేందుకు నేను ప్రయత్నిస్తాను. రిటైర్మెంట్ చేసే సమయానికి రాబోయే 8–10 సంవత్సరాలు జట్టును ముందుకు తీసుకెళ్లగల జట్టు మనకు ఉండాలి. శుభ్‌మాన్ గిల్‌తో సహా ఈ ఆటగాళ్లకు జట్టును చాలా దూరం తీసుకెళ్లే సామర్థ్యం ఉంది. ఈ ఆటగాళ్ళు ఇప్పటికే ఆ రకమైన బాధ్యతను తీసుకోవడం ప్రారంభించారు' అంటూ చెప్పుకొచ్చాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా వన్డేల నుంచి రిటైర్ కావడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. నేను ఈ ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని రోహిత్ తెలిపాడు. తాను ఇంకా వన్డే ఫార్మాట్‌లో ఆడుతూనే ఉంటానని రోహిత్ తన ప్రకటనతో స్పష్టం చేశాడు. హిట్‌మ్యాన్ ఈ ప్రకటనతో భారత అభిమానులు సంతోషించడం ఖాయం.





# ఆకట్టుకుంటున్న రోకో శాండ్ ఆర్ట్..

భారత్ ఆదివారం దుమ్మురేపింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో న్యూజిలాండ్ ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. కాగా మ్యాచ్ తర్వాత సంబరాలు హైలైట్‌గా నిలిచాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ డ్యాన్స్ చేస్తున్న వీడియో సోషల్ మీడియా వైరల్ అవుతోంది. ట్రోఫీ కైవసం చేసుకున్న సంతోషంతో ఇద్దరు ప్లేయర్స్ డ్యాన్స్ చేస్తూ ఎంజాయ్ చేశారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకొని సంబరాల్లో మునిగిపోయింది యావత్ భారతదేశం. దుబాయ్‌లో న్యూజిల్యాండ్‌తో తలపడ్డ భారత జట్టు అద్భుత ఆటతీరుతో ట్రోఫీ గెలుచుకున్నారు. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన రోహిత్ శర్మ విజయానికి బాటలు వేశాడు. ఒకానొక సమయంలో భారత జట్టు వరుసగా మూడు వికెట్లు కోల్పోయి తడబడింది. కానీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్ వికెట్‌ను కాపాడి సూపర్ భాగస్వామ్యం నెలకొల్పారు. అయ్యర్ 48 పరుగులు చేయగా, అక్షర్ కూడా 29 పరుగులు చేశాడు. చివర్లో రాహుల్ 33 బంతుల్లో 34 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించి భారత్‌ను గెలిపించి కప్పును అందించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ పోరులో రోహిత్ సేన భారత్ కు అందించిన విజయం దేశం నలుమూలల తాకింది. క్రీడాభిమానులు ఆనందానికి హద్దులు లేకుండా చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ నుంచి సామాన్యుడి దాకా భారత జట్టు సాధించిన అద్భుత విజయాన్ని ఆస్వాదించింది. అసాధారణ మ్యాచ్ లో ఛాంపియన్ గా నిలిచిన టీమిండియాకు మరో కప్పు సొంతమైన వేళ చిత్తూరు జిల్లాలో ఒక కళాకారుడు అద్భుత చిత్రాన్ని ఆవిష్కరించాడు. కుప్పంకు చెందిన పురుషోత్తం టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కింగ్ కోహ్లీల స్నేహ బంధాన్ని సాండ్ ఆర్ట్ రూపంలో ఆవిష్కరించాడు. ఫైనల్లో న్యూజిలాండ్ పై ఆల్ రౌండ్ షో చేసిన టీమిండియా ఆటగాళ్లు మైదానంలో భలేగా సంబరాలు జరుపుకోగా అదే జోష్ అంతటా కనిపించింది. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్, స్టార్ బ్యాటర్ కోహ్లీలు రోకోగా అదిరిపోయే ఆట తీరును ప్రదర్శించి గెలిచాక స్టంప్స్‌తో సరదాగా కోలాటం ఆడారు. ఇద్దరి స్నేహబంధంలో దాగి ఉన్న ఆనందం భారత క్రీడాభిమానుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్నేహం ఎంత గొప్పదో అని చాటి చెప్పే ప్రయత్నం చేసిన ఆర్టిస్ట్ పురుషోత్తం అభిమానులను ఆకట్టుకునే రోకో ఫ్రెండ్షిప్ చిత్రాన్ని చిత్రీకరించాడు. ఇద్దరు స్టార్ ఆటగాళ్ల చిత్రాలను సాండ్ ఆర్ట్ గా ఆవిష్కరించి రోహిత్, విరాట్ అభిమానులకు అంకితం చేశాడు. ఈ రోకో చిత్రం ఇప్పుడు సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారింది.



## చేతులు మారిన నాని సినిమా?



టాలీవుడ్లో గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూనే క్వాలిటీ, వెరైటీ చూపించే హీరో నాని. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం.. ఇలా ఏడాదిన్నర వ్యవధిలో మూడు భిన్న చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించాడు. ఇక ఈ వేసవికి నాని నుంచి రాబోతున్న 'హిట్-3' మీద కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఒక సినిమా చేస్తుండగానే.. ఇంకో సినిమాకు అన్నీ సిద్ధం చేసుకుని.. కొత్త చిత్రం విడుదలైన వెంటనే ఆ చిత్రాన్ని పట్టాలెక్కించడం నానికి అలవాటు. ఈసారి కూడా అలాగే ప్లాన్ చేసుకున్నాడు కానీ.. తాను ఓకే చేసిన చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సిన వ్యక్తి సందిగ్ధంలో ఉండడం వల్ల అది వెంటనే పట్టాలెక్కే పరిస్థితి లేదు. 'హిట్-3' తర్వాత సుజీత్ దర్శకత్వంలో సినిమాను ఓకే చేశాడు నాని. కానీ అతను 'ఓజీ' సినిమాను పూర్తిచేయాల్సి ఉంది. అది పవన్ కళ్యాణ్ చేతుల్లోనే ఉంది. కానీ పవన్ ఇంకా 'హరిహర వీరమల్లు'నే పూర్తిచేయలేదు. అది అయ్యాకే 'ఓజీ' పని మొదలుపెడతాడు. కాబట్టి సుజీత్ ఖాళీ అవ్వడానికి టైం పడుతుంది. ఈలోపు నాని ప్యారడైజ్ పూర్తి చేయనున్నాడు. ఇదిలా ఉండగా.. నాని-సుజీత్ సినిమాను నిర్మించాల్సిన డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ ఆ మూవీ నుంచి తప్పుకుందన్నది తాజా సమాచారం. కారణాలేంటన్నది తెలియదు మరి. అలా అని సుజీత్-నాని మూవీ ఆగిపోతుందని అనుకోవడానికేమీ లేదు. నానితో 'శ్యామ్ సింగరాయ్' చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన వెంకట్ బొల్లినేని లైన్లోకి వచ్చారట. ఈ సినిమాను తన బేనర్లో చేస్తానని.. అందుకోసం ఎన్నిరోజులైనా వెయిట్ చేస్తానని ఆయన అంటున్నారట.

## సరికొత్త ప్రేమ కథను 'దిల్ రూబా'లో చూస్తారు

సక్సెస్ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా దిల్ రూబా. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. 'దిల్ రూబా' చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రూబా సినిమా ఈనెల 14న హెూలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు విశ్వకరుణ్ మీడియాతో మాట్లాడుతూ "కిరణ్ అబ్బవరం దిల్ రూబా మూవీకి ఇచ్చిన సపోర్ట్ను మర్చిపోలేను. క మూవీ సక్సెస్ తర్వాత మరింత గ్రాండియర్గా దిల్ రూబాను తీసుకురావాలని అనుకున్నాం. ఆ క్రమంలో కొన్నిమార్పులు చేశాం గానీ మూలకథలో ఎలాంటి మార్పులు చేయలేదు. ఈ సినిమాలో తన తప్పు లేనప్పుడు సారీ ఎందుకు చెప్పాలనుకుంటాడు హీరో. ఇలాంటి వ్యక్తిత్వం వల్ల తనతో ఉన్నవారికి ఇబ్బంది ఉండొచ్చు. దిల్ రూబా సినిమాలో కిరణ్ చేసిన సిద్ధు క్యారెక్టర్ కూడా తన వ్యక్తిత్వం విషయంలో రాజీపడడు. దానివల్ల అతని లైఫ్లో ఇబ్బందులు వస్తాయి. ప్రేమించిన అమ్మాయితో విడిపోయిన తర్వాత ఆ లవర్ ను శత్రువులా చూస్తుంటారు. కానీ ప్రేమ కంటే ముందు వారి మధ్య ఉండేది స్నేహమే. అదే స్నేహాన్ని విడిపోయిన తర్వాత కూడా పంచవచ్చు. బాగున్నావా అని ఫోన్ చేసి మన ఎక్స్ లవర్ను అడగటంలో తప్పులేదు. దిల్ రూబా కథలో ఇలాంటి ఎలిమెంట్స్ ఉంటాయి. సరికొత్త ప్రేమ కథను దిల్ రూబాలో చూస్తారు"అని అన్నారు.




# అతడు మీద కర్చీఫులు వేస్తున్నారు

కొత్తవే కాదు మహేష్ బాబు పాత సినిమాలు కూడా డిస్ట్రిబ్యూటర్లకు బంగారు బాతులైపోతున్నాయి. మురారి, బిజినెస్ మెన్ తర్వాత అయిదు కోట్ల గ్రాస్ దాటిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు పరీక్షలు, ఎండలున్న అన్ సీజన్ లోనూ వసూళ్లు రాబట్టడం ట్రేడ్ ని నివ్వెరపరిచింది. ఛావా లాంటి పోటీని తట్టుకుని పదిహేనేళ్ల పాత చిత్రం జనాన్ని థియేటర్లకు రప్పించడం చిన్న విషయం కాదు. అందులోనూ నిన్న ఇండియా న్యూజిలాండ్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ఉన్నా సరే ఆడియన్స్ సీతమ్మ కోసం వెళ్లడం విచిత్రమే. అసలు విషయానికి వస్తే ఆగస్ట్ 9 ప్లాన్ చేసుకున్న అతడు కోసం ఇప్పటి నుంచే పోటీ ఏర్పడిందట. మహేష్ ఫిల్మోగ్రఫీలో అతడుది ప్రత్యేక స్థానం. థియేటర్ రిలీజ్ జరిగిన 2005లో ఇది ఎంత హిట్టయినా తాను భారీ స్థాయిలో లాభాలు కళ్లచూడలేదని నిర్మాత మురళీమోహన్ పలు సందర్భాల్లో చెప్పారు. తర్వాత శాటిలైట్ ప్రీమియర్ జరిగాక అత్యధిక సార్లు టెలికాస్ట్ చేసుకుని విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న బ్లాక్ బస్టర్ గా లెక్కలేనంత ఆదాయం, పేరు తీసుకొచ్చింది. అప్పట్లో డివిడి అమ్మకాల్లోనూ అతడుదే రికార్డు. మణిశర్మ పాటలు, నాజర్ ఇంట్లో సెంటిమెంట్, సోను సూద్ పాత్ర, కోట విలనీ, త్రిష గ్లామర్, బ్రహ్మానందం కామెడీ ఇవన్నీ ఒకదాన్ని మించి మరొకటి పదే పదే మళ్ళీ చూసేలా ప్రేరేపించాయి. సో అతడుకి దక్కబోయే వెల్కమ్ మామూలుగా ఉండబోదు. 4k పనులు ఆల్రెడీ మొదలైపోయాయి. సౌండ్ మిక్సింగ్ ప్రత్యేకంగా చేయిస్తున్నారని తెలిసింది. ఎస్ఎస్ఎంబి 29 రావడానికి ఇంకా చాలా టైం ఉంది కాబట్టి అతడుని కొత్త రిలీజ్ అన్న రేంజ్ లో సెలెబ్రేట్ చేసుకోవడానికి ఫ్యాన్స్ ప్లాన్ చేస్తున్నారట.



## వైజయంతి కొడుకుది పెద్ద నేపథ్యమే

డెవిల్ తర్వాత ఏడాదికి పైగా గ్యాప్ తీసుకుని కళ్యాణ్ రామ్ చేసిన సినిమా అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఇటీవలే ఫస్ట్ లుక్ తో పాటు టైటిల్ రివీల్ చేసిన టీమ్ విడుదల తేదీని ఇంకా నిర్ణయించలేదు. వేసవి స్లాట్లన్నీ బిజీగా ఉండటంతో వీలైనంత సోలో డేట్ సంపాదించేందుకు ఆప్షన్లు చూస్తోంది. టైటిల్ కోసం పెద్ద కసరత్తే చేశారు. ముందు అనుకున్న మెరుపు వద్దనుకుని విజయశాంతి పోషించిన వైజయంతి పాత్ర పేరు వచ్చేలా పెట్టడం వెనుక కళ్యాణ్ రామ్ ఒత్తిడే ఎక్కువ ఉందని సమాచారం. రెగ్యులర్ కమర్షియల్ ఫీలింగ్ రాకుండా ఫ్యామిలీ ఆడియన్స్ కి చేరువయ్యేలా ఈ నిర్ణయం తీసుకున్నారట. అసలు వైజయంతి పేరుకి పెద్ద చరిత్ర ఉంది. 1990లో విజయశాంతి కెరీర్ ని మలుపు తిప్పిన కర్తవ్యంలో ఆవిడ పేరు అదే. ఈ సినిమా ఎంతగా పాపులరంటే అప్పట్లో ఆడపిల్లలకు ఈ పేరు పెట్టేందుకు తల్లితండ్రులు ముచ్చటపడేంత. ఇన్ సైడ్ టాక్ ప్రకారం కర్తవ్యంలో యువతిగా ఉన్న వైజయంతికి తర్వాత పెళ్ళై కొడుకు పుట్టి అర్జున్ అని పేరు పెట్టుకున్నాక అతను చట్టం ముందు దోషిగా నిలబడే పరిస్థితి వచ్చినప్పుడు ఎలా ఉంటుందనే ఆలోచన మీద దర్శకుడు ప్రదీప్ చిలుకూరి ఈ కథ రాసుకున్నారట. సరిలేరు నీకెవ్వరు తర్వాత నటించనని చెప్పిన లేడీ అమితాబ్ ఒప్పుకోవడానికి కారణం కూడా ఇదేనట. సో ఒకప్పుడు బాబాయ్ బాలకృష్ణతో ఎన్నో బ్లాక్ బస్టర్లలో భాగం పంచుకున్న విజయశాంతి ఇప్పుడు తనకు తల్లిగా నటించడం పట్ల కళ్యాణ్ రామ్ సెంటిమెంట్ గా కూడా ఫీలవుతున్నాడు. నలభై కోట్ల దాకా బడ్జెట్ అయ్యిందని వినికిడి.



## హింసకి వ్యతిరేకంగా తీసిన సినిమా



మల్లేశం, 8 ఏ.ఎం, మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ '23'తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించిన మేకర్స్ టీజర్ని లాంచ్ చేశారు. 1991 సుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం, 1997 జూబ్లీహిల్స్ కార్ బాంబు పేలుడు.. ఈ మూడు సామూహిక హత్యల నేపథ్యంలో 23 టీజర్ ఆద్యంతం అద్భుతంగా కొనసాగింది. రాజ్ ఆర్ నైపుణ్యం, అతని రచన, దర్శకత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఈవెంట్ లో దర్శకుడు రాజ్ రాచకొండ మాట్లాడుతూ "23 సినిమాకి మంచి నటులు దొరికారు. ఈ సినిమా హ్యూమన్ రైట్స్ వైపు వుంటుంది. న్యాయం దొరకని వారి తరపున వుంటుంది. తప్పుని తప్పని తెలుసుకోవడం ఈ సినిమా ఉద్దేశం. హింసకి వ్యతిరేకంగా తీసిన సినిమా ఇది"అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, తాగుబోతు రమేష్, బీనా, తేజ పాల్గొన్నారు.

## 'కోర్ట్'ను ఫ్యామిలీతో కలసి చూడండి



నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ 'కోర్ట్' - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రం మార్చి 14న హెూలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ ప్రీరిలీజ్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ని నిర్వహించారు. బ్లాక్బస్టర్ డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శైలేష్ కొలను, శ్రీకాంత్ ఓదెల, శౌర్యువ్, ఇంద్రగంటి మోహన కృష్ణ, దేవకట్టా ఈ వేడుకలో అతిథులుగా పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ "తెలుగు ప్రేక్షకులు ఇలాంటి మంచి సినిమాని మిస్ కాకూడదని చెబుతున్నాను. మీ అందరిని బ్రతిమాలుతున్నాను. ఫ్యామిలీతో కలిసి సినిమాకి వెళ్ళండి. గొప్ప సినిమా చూశామనే ఫీలింగ్తో వస్తారు. ఒకవేళ 14న కోర్ట్ సినిమాకి వెళ్లి నేను చెప్పిన అంచనాలని మ్యాచ్ కాలేదని అనిపిస్తే ఇంకో రెండు నెలల్లో రిలీజ్ అవుతున్న నా హిట్ 3ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా చెప్పలేను"అని అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ "ఇది కూడా ఒక సూపర్ హీరో లాంటి కథ. కోటేసుకున్న ప్రతిసారి ఒక బ్యాట్మేన్లా ఫీల్ అయ్యా"అని తెలిపారు. డైరెక్టర్ రామ్ జగదీష్ మాట్లాడుతూ "నాని సినిమాను నమ్మిన విధానం అద్భుతం. అది చాలా బాధ్యత పెంచింది. 14 తారీకున ఆ నమ్మకాన్ని తిరిగి ఇచ్చేస్తాను. కోర్టు మన అందరికీ జీవితం. థియేటర్స్కి రండి. ఆ రోజు మాట్లాడుకుందాం"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి తిపిర్నేని, దీప్తి గంటా, విజయ్ బుల్గానిన్, పూర్ణాచారి, శివాజీ, హర్ష రోషన్, శ్రీదేవి, రోహిణి, శ్రీనివాస్ భోగి రెడ్డి, సురభి ప్రభావతి పాల్గొన్నారు.

# సూపర్ కలయికకు పూరి ప్రయత్నాలు



దర్శకుడు పూరి జగన్నాథ్ రెండు వరస డిజాస్టర్ల తర్వాత కంబ్యాక్ కోసం పోరాడాల్సిన పరిస్థితి తలెత్తింది. లైగర్, డబుల్ ఇస్మార్ట్ రెండూ మాములు దెబ్బ కొట్టలేదు. ఫ్లాపులు ఎవరికైనా సహజమే కానీ వీలైనంత త్వరగా రేసులోకి రావడం చాలా కీలకం. ప్రస్తుతం పూరి అలాంటి ప్రయత్నంలో ఉన్నట్టు సమాచారం. కొద్దిరోజుల క్రితం అఖిల్ కోసం ఒక కథ తయారు చేసుకుని వినిపించినట్టు టాక్ వచ్చింది కానీ వాస్తవానికి ఆయన నాగార్జునను కలిశారట. ప్రస్తుతం కుబేర, కూలిలో స్పెషల్ క్యామియోలు తప్ప నాగ్ సోలో హీరోగా ఇచ్చిన కమిట్ మెంట్లు లేవు. సబ్జెక్టులు వింటున్నారు కానీ గ్రీన్ సిగ్నల్స్ ఇవ్వడం లేదు.నాగార్జున, పూరి జగన్నాథ్ కాంబోలో రెండు సినిమాలొచ్చాయి. శివమణి సూపర్ హిట్ గా నిలిచి అభిమానులకు ఫుల్ మీల్స్ పంచింది. ఆ నమ్మకంతోనే నాగ్ తన స్వంత బ్యానర్ లో పూరితో సూపర్ తీయించారు. ధూమ్ స్ఫూర్తితో తీసిన ఈ హీస్ట్ థ్రిల్లర్ అంచనాలను పూర్తిగా అందుకోలేకపోయింది. అయితే పాటలు, అనుష్క పరిచయం, స్టైలిష్ మేకింగ్ మరీ బ్యాడ్ ఫిలిం కాకుండా కాపాడాయి. తర్వాత ఈ కలయిక మళ్ళీ రిపీట్ కాలేదు. ఇదంతా 2005 నాటి ముచ్చట. ఇరవై సంవత్సరాలు గడిచిపోయాయి. మరి రెండు దశాబ్దాల తర్వాత తమ కాంబోకు నాగార్జున ఓకే చెబుతారా లేదానేది ప్రస్తుతానికి సస్పెన్స్. ఇదంతా గాసిప్ దశలోనే ఉంది కాబట్టి నిర్ధారణగా చెప్పలేం కానీ సరైన కంటెంట్ కుదిరితే మాత్రం నాగ్ పూరి కలయిక నుంచి మరో యాక్షన్ మూవీని ఆశించవచ్చు. నా సామిరంగా తర్వాత నాగార్జున నెమ్మదించారు. ఒక తమిళ దర్శకుడు చెప్పిన ప్యాన్ ఇండియా మూవీకి ఓకే చెప్పి ప్రీ ప్రొడక్షన్ చివరి దశలో పెండింగ్ ఉంచేశారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM